జెడ్పీ సహకారంతోనే జిల్లా అభివృద్ధి

• ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి ,జూన్ 29 : జిల్లా అభివృద్ధిలో వనపర్తి జెడ్పీ సభ్యులు పాత్ర ఎం తో ఉందని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉ పాధ్య క్షుడు డాక్టర్ చిన్నారెడ్డి కొనియాడారు. శనివారం జెడ్పీ కార్యాలయం లో జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జెడ్పీసీఈవో యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్‌సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసే దిశగా రిజర్వాయర్ కింద ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

అనంతరం జెడ్పీ చైర్మన్‌గా లోకనాథ్ రెడ్డి జెడ్పీ మొ దటి చైర్మన్‌గా తనకు అవకాశం రావడంపై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డితోపాటు జెడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యుల, తదితరులను సన్మానించారు.

హత్యారాజకీయాలకు ముగింపు పలకాలి

రెండు నెలల కిందట చిన్నంబావి మండలంలో జరిగిన హత్య నిందితుల ను ఇంత వరకు అరెస్టు చేయకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రశాంత వాతావరణంలో కలుషిత రాజకీయాలు ఈ ప్రభుత్వం వచ్చాక మొదలైయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చొరువ తీసుకొని అసలైన నిందితులను పట్టుకొనేలా డీజీపీతో మాట్లాడి శిక్షణ పడేలా చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు సభ్యులు, జిల్లా వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

• వీసీలో కలెక్టర్‌కు కమిషనర్ మిట్టల్ ఆదేశాలు

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

గద్వాల, జూన్ 29 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీసీ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్‌బుక్, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టాపాస్ బుక్, డేటా కరెక్షన్, జీపీఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టాపాస్ బుక్ జారీ, నాలా, ఖాతామెర్జింగ్, భూసంబంధిత ఫిర్యాదులు, నాలా పీపీబీ, పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, అర్బన్‌ల్యాండ్ తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.వీసీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్‌లైన్‌లో పెండింగ్ ధరణి దరఖాస్తులు పరిష్కరిస్తామని తెలిపారు. వీసీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రాంచందర్ అన్ని మండలాల తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌మత్తుతో యువత జీవితాలు చిత్తు

• అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

వనపర్తి టౌన్, జూన్ 29 : డ్రగ్స్ మత్తుతో యువత జీవితాలు నాశనమవుతున్నాయని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. జిల్లాకేంద్రంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో మాదకద్రవ్యాలపై శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మానసికంగా నిర్వీర్యమైపోతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, విజ్ఞానదర్శిని వ్యవస్థాపకుడు రమేశ్, ఆదాంరాజ్, విజయ్, డీఐఈవో మద్దిలేటి, నాగరాజు ఉన్నారు.

బాలకార్మిక నిర్మూలనకు సహకరించాలి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్‌పై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలను వెట్టిచాకిరికి గురిచేస్తే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. సమావేశంలో బాలలసంరక్షణ అధికారి రాంబాబు, లేబర్ అధికారి రఫీ, ఎస్సై రవిప్రకాశ్, అంజద్ తదితరులు ఉన్నారు.

ఉద్యమ గాయకుడు సాయిచంద్‌కు నివాళి

వనపర్తిలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

• వనపర్తి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి,జూన్ 29 : తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసే సమయంలో తన ఆటపాటలతో యువతను చైతన్య పర్చిన ఉద్యమ కెరటం సాయిచంద్ అని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పట్టణ కార్యాలయంలో శనివారం సాయించంద్ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉన్నంత వరకు సాయిచంద్ పాట ప్రజలలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారు కృష్ణ, నాగన్నయాదవ్, నాయకులు తిరుమల్, ప్రేమనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటు చేయాలి

అమరచింత, జూన్ 29: తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు సాయిచంద్ విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు విజయ్ డిమాండ్ చేశారు. శనివారం సాయిచంద్ ప్రథమ వర్ధంతిని హైదరాబాద్‌లోని హస్తినాపురంలో నిర్వహించగా పాల్గొని నివాళులర్పించినట్లుగా తెలిపారు. ఉద్యమకారులను దృష్టిలో ఉంచుకొని సీఎంసాయిచంద్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అయిజలో

అయిజ, జూన్ 29 : ఉద్యమ గాయకుడు సాయిచంద్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకుడు అరుణ్‌కుమార్ ఆచారి పూలమాలతో నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్ లోని హస్తినాపురంలో ప్రథమ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. .

సాయిచంద్‌కు నివాళి

కొత్తకోట, జూన్29 : హైదరాబాద్‌లో హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వేషన్ హాల్‌లో సాయిచంద్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, బాలరాజుయాదవ్ హాజరై సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనవెంట శాంతిరాజ్, పద్మా నెహ్రూ, జనుంపల్లి కిరణ్, సృజన్ పాల్గొన్నారు.

సాయిచంద్‌కు జోహార్లు అంటున్న బీఆర్‌ఎస్ నేతలు

వసతిగృహాన్ని తరలించొద్దు

అలంపూర్, జూన్ 29 : కళాశాల వసతిగృహం తరలించొద్దని విద్యార్థులు నిరసన తెలిపారు. శనివారం పట్టణంలోని హాస్టల్ మరోప్రాంతానికి తరలించొద్దని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొని తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు, ర్యాలీగా వెళ్లి తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

అయిజ, జూన్ 29 : పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న శానిటేషన్ అధికారులకు సూచించారు. శనివారం 12వ వార్డులో పర్యటించి డ్రైనేజీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ గోపాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూరు, జూన్ 29 : మండలంలోని మార్లబీడుకు చెందిన జంషీద్‌బేగం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో శ్రీధర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ఏపీ జస్టిస్

అలంపూర్, జూన్ 29 : జోగుళాంబ ఆలయాలను ఏపీ ఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ నాగార్జున్‌రెడ్డి కుటుంబ సభ్యుడు శనివారం దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు చేశారు. కాగా నిత్యాన్నదానానికి హైదరాబాద్‌కు చెందిన సులోచన రూ.లక్షా 62వేల విరాళాన్ని చెక్కును ఆలయ సిబ్బంది అందజేశారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..

• రూ.7.30లక్షల ఆర్థికసాయం అందజేత

సిరాజుద్దీన్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

ఖిల్లాఘణపురం, జూన్ 29 : చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. మండలంలోని ఆగారం గ్రామానికి చెందిన సిరాజుద్దీన్ మేనెల 26వ తేదీన గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 1996-97బ్యాచ్ లో పదో తరగతి చదివిన తోటి స్నేహితు లు శనివారం బాధితుడి ఇంటికి వెళ్లి కు టుంబ సభ్యులను పరామర్శించి ధైర్యా న్ని ఇచ్చారు. అనంతరం కుటుంబ స భ్యులకు రూ.7.30లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని మిత్రులందర్ని ఒకతాటిపైకి తీసుకొచ్చి ఆర్థికసాయం అందజేసినట్లు చెప్పారు. సిరాజుద్దీన్ కుటుంబానికి ఎల్లప్పుడూ తమవంతు సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచొద్దు

మాట్లాడుతున్న సంఘం నేతలు

వనపర్తి టౌన్, జూన్ 29 : రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి ప్రజలపై అదనపుభారం వేయొద్దని వనపర్తి డాక్యుమెంటరీ రైటర్స్ అండ్ రియల్ ఎస్టేట్ సంఘం ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేసింది. శనివారం జిల్లా కేం ద్రంలో డాక్యుమెంటరీ రైటర్స్ అండ్ రి యల్ ఎస్టేట్ సంఘం నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు ఒకటినుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే ప్రజలపై అదనపు భారం పడే అవకాశం ఉందన్నారు.

శ్రీనివాస్‌కు నివాళి

వనపర్తి టౌన్, జూన్ 29: మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డి.శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, కమ్మర్ , నందిమల్ల యాది, రాములు, చెన్నరాములు ఉన్నారు.

పెండింగ్ దరఖాస్తులు వారంలో పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూన్ 29 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్ శనివారం కలెక్టర్లతో వీసీ నిర్వహించి ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని వివిధ మండలాల తాసీల్దార్లతో వీసీ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రాబోయే వారం రోజుల్లో తాసీల్దార్లు రోజుకు 100చొప్పున దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేశ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏవో భానుప్రకాశ్, ఆర్డీవో పద్మావతి, తాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన కల్పించాలి

• ఎస్పీ తోట శ్రీనివాసరావు

కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్పీ

గద్వాల అర్బన్, జూన్ 29 : వచ్చే నెల నుంచి అమల్లోకి వచ్చే కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమంలో స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, స్టేషన్ రైటర్‌లు, సీసీటీఎన్ఎస్ రైటర్స్ కొత్త చట్టాల ఎస్‌వోపీని అనుసరించి కేసులు నమోదు, విచారణ చేయడం, సాక్ష్యాలను సేకరించి కోర్టుల్లో చార్జీషీట్ వేయాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు పోలీస్ అధికారులకు అదేశించారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు,రైటర్‌లతో శనివారం కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో ఎస్పీ మాట్లాడుతూ కొత్త చట్టాలను అనుసరించి ఆయా సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేసే క్రమం, సాక్షాధారాలను సేకరించే క్రమంలో ఉన్నతాధికారుల సలహాలు,సూచనలు తీసుకోవాలని ఆదేశించారు. పకడ్బందీగా సాక్షాధారాలను సేకరించి, విచారణ చేపట్టి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం ద్వారానే నేరస్తులకు శిక్షలు పడే శాతాన్ని పెంచవచ్చని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు భీంకుమార్, రత్నం, అధికారులు జములప్ప, అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి సహకరించాలి

గట్టు, జూన్ 29 : విద్యాభివృద్ధిలో తమ గ్రామం పూర్తిగా వెనుకబడిందని, అభివృద్ధికి పూర్తిసహకారం అందించాలని బలిగేర ఎంపీపీఎస్ హెచ్‌ఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దీనావతికి గ్రామస్తులు, యువకులు శనివారం వేడుకున్నారు. కార్యక్రమంలో మంజుల రెడ్డి, బాసుగోపాల్ పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

గట్టు, జూన్ 29 : స్థానిక సబ్‌స్టేషన్ నుంచి మండల కేంద్రంలోకి వెళ్లిన 11కేవీ, ఎల్‌టీ లైన్లకు తాకుతున్న చెట్ల కొమ్మలను ఆదివారం తొలగించనున్నట్లు ఏడీఏ(అయిజ) గోవిందు, గట్టు ఏఈ చిన్నయ్య శనివారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కారణంగా మండల కేంద్రంలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు వారు చెప్పారు.

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

వనపర్తి, జూన్ 29 : వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన మున్సిపల్ సమావేశం వాడివేడీగా కొనసాగింది. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి కమీషనర్ పూర్ణచందర్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ హాజరయ్యారు.మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి , సమస్యలపై కౌన్సిల్ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం నిర్వహించిన తైబజార్ వేలంపై సమాచారం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వడం లేదని నివేదించారు. అలాగే టీపీవో వరప్రసాద్ కౌన్సిలర్స్ ఫోన్ చేసిన ఎత్తడం లేదని,ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని చైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలి

గద్వాల టౌన్, జూన్ 29 : విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర జవహర్ బాలభవన్ డైరెక్టర్ అండ్ స్పెషల్ అధికారి విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌ను శనివారం ఆమె తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు? ఏఏ విధులు నిర్వహిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. కళలపై విద్యార్థులకు మరింత ఆసక్తి కలిగించేలా ప్రదర్శనలు ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు తిలకించి అభినందించారు. ఆమె వెంట బాలభవన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శంకర్, సిబ్బంది శివకుమార్ పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

ఉండవెల్లి, జూన్ 29 : ముగ్గురు వ్యక్తుల నుంచి ప్రాణహాని ఉందని వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు జూన్25న అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డులో నిర్వహించిన ధూప, దీప నైవేద్య అర్చక సంఘం వారు నిర్వహించిన అత్మీయ సమ్మేళనంలో అలంపూర్ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మపై దాడికి ప్రేరేపించేవిధంగా ప్రసంగాలు చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవశర్మ, వనపర్తి జిల్లా అధ్యక్షుడు పీవీ లక్ష్మీకాంతశర్మ, పులికల్ అశోక్‌పై చర్యలు తీసుకోవాలని ఆనంద్‌శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అలంపూర్, జూన్ 29 : మండలంలోని కాశాపురం శివారులో శనివారం తెల్లవారుజామున ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్టు ఎసై నాగరాజు తెలిపారు. తుంగభద్రా నది నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న పంచలింగాలకు చెందిన ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

పాఠ్యపుస్తకాల అమ్మకంపై చర్యలు తీసుకోవాలి

ఉండవెల్లి, జూన్ 29 : మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాషా డిమాండ్ చేశారు. అలంపూర్ చౌరస్తాలోని అనేక పాఠశాలలో ఫీజుల దోపిడీ పెరిగిపోయి తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కాకపోవడం వల్లే దోపిడికి పాల్పడుతున్నట్లు వారు పేర్కొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

గద్వాల అర్బన్, జూన్ 29 : జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల్లో 50శాతం రాయితీ కల్పించాలని జర్నలిస్టులు కలెక్టర్ సంతోష్, డీఈవో ఇందిరను కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం వేర్వేరుగా కలెక్టర్, డీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవరిస్తారని, ప్రతి విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చేది జర్నలిస్టులని గుర్తుచేశారు. వినతిపత్రం అం దజేసిన వారిలో జర్నలిస్టులు రవీందర్‌రెడ్డి, రామకృష్ణ, మురళి, శ్రీనివాసులు, వెంకటేశ్, చుక్క సుదర్శన్ ఉన్నారు.

నేడు విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం

అలంపూర్,జూన్ 29 : ఆదివారం అలంపూరు పట్టణం బీఆర్‌ఎస్ ఫంక్షన్ హాల్‌లో విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు రవీంద్రచారి, చంద్రయ్యచారి, బ్రహ్మయ్యచారి ప్రకటనలో తెలిపారు.

వీధికుక్కల నుంచి కాపాడాలి

మున్సిపల్ మేనేజర్‌కు వినతి ఇస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

కొత్తకోట, జూన్ 29 ః పట్టణంలోని 11వ వార్డులో వీధి కుక్కలు చిన్నారులపై దాడులు చేస్తున్నాయని, వాటిని నుంచి కాపాడాలని ఆ వార్డు బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి అయ్యన్న శనివారం మున్సిపల్ మేనేజర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులపై కుక్కలు దాడులు చేస్తున్నాయని, ఇటీవలే ఇద్దరు చిన్నారులను కరవడంతో దవాఖాన పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలను త్వరగా పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మహేశ్, వికాస్, భాస్కర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate

ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500 029.

ఇ-వేలం-అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 31-07-2024 & ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం.
బయానా దాఖలుకు చివరి తేది: 29-07-2024, సా॥ 5.00 గం.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడినవి, దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయిలు +దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే విధంగా" విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు) పేరు: a) M/s రేణుక పౌల్ట్రీ ఫామ్స్ అండ్ ఫీడ్స్ (రుణగ్రహీత), సర్వే నెం. 177, 178 మరియు 181, జమ్మిచేడు గ్రామం, గద్వాల్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా. b) శ్రీమతి కె.విజయలక్ష్మి, భర్త: శ్రీ కె.వెంకటరాములు (ప్రొప్రయిటర్), ఇం.నెం. 2-35, జమ్మిచేడు గ్రామం, గద్వాల్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా. c) శ్రీ కె.వెంకటరాములు (గ్యారంటార్), ఇం.నెం. 2-35, జమ్మిచేడు గ్రామం, గద్వాల్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా.

మొత్తం బకాయిలు 26/06/2024 నాటికి: రూ. 3,84,54,794.29/- (మూడు కోట్ల ఎనభై నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల తొంభై నాలుగు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) ప్లస్ లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.

తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

ఆస్తి నెం. 1: శ్రీమతి కె.విజయలక్ష్మి, భర్త: శ్రీ కె.వెంకటరాములు పేరున కలిగివుండి, జోగులాంబ గద్వాల్ జిల్లా, జమ్మిచేడు గ్రామం, గద్వాల్ మండలం వద్దగల 1040 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో, 264.4 చదరపు గజాల విస్తీర్ణం, ఇం.నెం. 2-35 వద్ద నివాస ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పరశురాములు ఇల్లు, దక్షిణం: రోడ్, తూర్పు: రోడ్ మరియు పొరుగువారి ఇల్లు, పడమర: CC రోడ్.

రిజర్వు ధర: రూ.30,03,000/- బయానా: రూ.3,00,300/- బిడ్ పెంపుదల: రూ.50,000/-

ఆస్తి నెం. 2: శ్రీ కె.వెంకటేశ్వర్లు, తండ్రి: కె.సవారన్న పేరున కలిగివుండి, జోగులాంబ గద్వాల్ జిల్లా, జమ్మిచేడు గ్రామం, గ్రామ పంచాయతీ, గద్వాల్ మండలం వద్దగల, 02 ఎకరాల 09 గుంటల విస్తీర్ణం, సర్వే నెం. 419 మరియు సర్వే నెం. 420లో వ్యవసాయేతర భూమి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ఖాళీ భూమి, దక్షిణం: ఇతరుల ఖాళీ భూమి, తూర్పు: ఇతరుల ఖాళీ భూమి, పడమర: R&B రోడ్.

రిజర్వు ధర: రూ.1,47,90,000/- బయానా: రూ.14,79,000/- బిడ్ పెంపుదల: రూ.50,000/-

ఆస్తి నెం. 3: శ్రీమతి కె.విజయలక్ష్మి పేరున కలిగివుండి, జోగులాంబ గద్వాల్ జిల్లా, గద్వాల్ మండలం, జమ్మిచేడు గ్రామం వద్దగల, పౌల్ట్రీ షెడ్స్ మరియు బిల్డింగ్స్‌తో 9 ఎకరాల 02 గుంటలు మొత్తం విస్తీర్ణం, సర్వే నెం. 181లో 0 ఎకరాల 20 గుంటలు, సర్వే నెం. 178లో 6 ఎకరాల 37 గుంటలు, సర్వే నెం. 177లో 1 ఎకరా 25 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమి. సరిహద్దులు: ఉత్తరం: సవర్నమ్మ భూమి మరియు వాటర్ బాడీ, దక్షిణం: చెక్క బీసన్న భూమి, తూర్పు: హరిజన్ బూసా భూమి మరియు క్రచ్చా రోడ్, పడమర: పొరుగువారి భూమి.

రిజర్వు ధర: రూ.2,75,57,000/- బయానా: రూ.27,55,700/- బిడ్ పెంపుదల: రూ.50,000/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని 29-07-2024 సా॥ 5.00 గం.లోగా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి లేదా కెనరా బ్యాంక్ A/c. No. 209272434, IFSC కోడ్ : CNRB0008316 ఖాతా జమకు RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి.
*బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
గమనిక: 26-07-2024న ఉ॥ 11.00 గం. మరియు మ॥ 3.00 గం. మధ్య అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.
ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: బిడ్డర్లు వారి స్వంత విచక్షణ మేరకు చివరి నిమిషాలు/సెకండ్లలో బిడ్డింగ్ వేయరాదు. బిడ్డర్ లేదా వెండార్‌కు ఎదురయ్యే ఏదేని తప్పులు/వైఫల్యాలు (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం) వంటి వాటికి కెనరా బ్యాంక్ మరియు సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బిడ్డర్లు అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలు అనగా, బ్యాక్-అప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన ఇతరములకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవలెను. దీనివల్ల వారు వేలంలో విజయవంతంగా పాల్గొంటారు.
తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: AGM, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ నార్త్ – 8879764119, 9440492936.

తేది: 27-06-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794